Regd. No. N. 45 / M. 3813

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ● స్వభాను వైశాఖ బ॥ ౧౩ ● సోమవారము ● సంచిక ౭

బ్రిటను, అమెరికాల ముందు యుద్ధకార్యక్రమము

చర్చిలు, రూజ్వెల్టుగారలకు ఏకాభిప్రాయము

మేగ్ లేఖనుండి ౨౭ వరకు నానాకేంద్రముల నుండి ప్రకటితములైన యుద్ధ సమాచారముల సింహావలోకనము చేసెదము.

ఇండియా

చింగుకింగు నగరముపై జపానీయసేన పెద్ద యాత్రను చేయుటకు సన్నాహములు చేయుచున్నది.

బర్మా

చైనా

ఆఫ్రికా

చర్చిలు, రూజ్వెల్టుగారల సంభాషణలు

ఇప్పటి కేంద్ర శాసన సభకు మరొక సంవత్సరం గడువు

జె. రఘునాథ్ మల్ బ్యాంకర్

అన్నివైపులను శత్రువుపై దెబ్బలు

భారతదేశానికి రూజ్వెల్టు ప్రతినిధి

...అమెరికా సంయుక్త రాష్ట్రప్రభుత్వపు అధికారులు రూటరు ప్రతినిధికి తెలిపినారు.

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర వైశాఖ బ॥ ౧౩ సోమవారము

ఆంధ్ర సారస్వత పరిషత్తు

ఆదిలో నిజాంరాష్ట్ర ఆంధ్రజన కేంద్ర సంఘాన్ని స్థాపించిన నాడు ఆంధ్రభాషా సేవకూడా చేయవలెనని యుద్దేశించిరి. అందుచేతనే గ్రంథాలయములను స్థాపించి వాటిద్వారా అనేక సభలు చేసిరి. పైగా ఒక పరిశోధక మండలిని స్థాపించిరి. అది కేంద్రసంఘమున కధీనమై తాళపత్రప్రతులను సేకరించి శాసనముల ప్రతులు తీయించి ప్రాచీనాంధ్ర నాణెములను, ఇతర చారిత్రికాధారములను కూడా సమకూర్చుచు వచ్చినది. ఆంధ్రులకున్నత పాఠశాలలు స్థాపించుట కూడా వారియుద్దేశమై యుండెను. అందుచేతనే ఆంధ్రబాలికోన్నత పాఠశాలకు సిపేటు మహాసభలో చందాలు వసూలు చేసిరి. ఆంధ్రమహాసభగా కేంద్రజనసంఘము మారిన తర్వాత కూడా యీయుద్దేశ్యములకు అంతగా బాధకల్గలేదు. రెండవ మహాసభలో ఆంధ్రులకొక యున్నత పాఠశాలకావలెనని తీర్మానించి చందాలు వసూలు చేసిరి. తర్వాత ఎక్సెల్సియర్ మిడిల్ స్కూలును ఆంధ్రులకు సంబంధించిన బడిగా చేయుద్దేశముని ఒకసంవత్సరము ౩౦౦ రూ॥ మహాసభా ద్రవ్యమునుండి యిచ్చిరి. ఈవిధముగా మహాసభకు భాషాభివృద్ధితో సంబంధముండినది.

నిజామాబాదు మహాసభలో కొందఱ్ నాంగ్లవ్యక్తులను సంతోషపెట్టవలెనను పట్టుదలతో నియమాలకు కొత్త భాష్యము చేయబడెను. దానితో చీలికలు ఏర్పడెను. ఇంతలో రాజకీయ పుచిస్నా ఉపాహారొకటి కొట్టుకొనివచ్చెను. దానితోపాటు జాతీయవాదము, సామ్యవాదము అనునవికూడ కొట్టుకొనివచ్చి ఆంధ్రమహాసభపై విరుచుకొనిపడెను. ఉభయపక్షాలవారు పెంటటి కోడిపందెములో తగవులాడినా ఆంధ్రభాషకు మహాసభలో స్థానములేదను సిద్ధాంతముపై వారిందఱు ఏకీభవించున్నట్లు! మీముగ్గురి నడుమ అనాంధ్ర వ్యక్తుల తృప్తికై భాషాప్రాముఖ్యతను సడలించి పరభాషకు స్థానమిచ్చినా అవ్యక్తులవలనమాత్రము ఆంధ్రులకు నిజామాబాదు మహాసభనుండి నేటివరకు ఒకదమ్మిడీ లాభమైనా కలుగలేదు. ఇక ముందుకూడా అదేవిధంగా ఉండ [illegible] కాని ఇట్లుండ ఇప్పుడు [illegible]

[illegible] కొందరుపెద్దలు ఆంధ్రసారస్వత పరిషత్తును స్థాపించిరి. మొదటి సమావేశము [illegible] గా ముగిసినది. అది గొప్పభవనము. తీర్మానాలు కట్టలు కట్టలుగా వ్రాసి వద్ది తీర్చితగమ్మునాడి ఓటుతీసికొని ప్యాసుచేసిన తర్వాత ఏమైనట్లు? అవి చిత్తుకాగితములు వంటివి. చూచుచునే యున్నాము. సారస్వత పరిషత్తువారు ఏతీర్మానాలను చేయలేదు. ఒకనియమానికి [illegible] కార్యనిర్వాహక వర్గమువారు సభానంతరము నిర్ణయించినారు. ఏతీర్మానమున్నూ లేకుండా అనుదుద్దేశముగా సభజర్గి ముగిసినది. ఎవరున్నూ [illegible] లేమ. అల్లరి లేదు. అర్థముకాని నినాదాలతో [illegible] సంఘం [illegible] పర్వములో పడవలసివచ్చినా కాలేదు. ఇదంతా శుభసూచకముకాదా?

ఈపరిషత్తు చిరస్థాయిగానుండుగాక. ఇచ్చట తెలగుభాషాభి పుంజులంతా సామరస్యాన్ని పొందుగాక. అందరున్నూ విబాదాలు లేకుండా భాషాసేవ యిచ్చటనైనా చేయుదురుగాక. ఈసంవత్సరము దశమాంధ్ర సభాధ్యక్షత వహించిన శ్రీకొండా వేంకటరంగారెడ్డిగారు అధ్యక్షులుగా ఈసారస్వతపరిషత్తును తమ అధ్యక్షోపన్యాసములో ఆశీర్వదించినారు. ఆంధ్రమహాసభవారి ఆశీర్వచనాలకు పాత్రమైనదైతే ఆంధ్రమహాసభవారి ఉత్తేజనలు పాలవు. అంతమాత్రము వాక్సహాయం అందరున్నూ చేయగలరు. ఆంధ్రమహాసభవారు ద్రవ్యములో కొంతభాగాన్ని దీనికిన్ని ఇయ్యవలెను. ఎక్కువ తోసనిలేదులెండి. ఈప్రథమపరిషన్మహాసభకెంత వ్యయమైనది తెలుసునా? నలభైరూపాయలుమాత్రమే!! ఆంధ్రమహాసభకో ౪౦౦౦ మాత్రమే!! కావున ఆంధ్రమహాసభవారు కొన్ని వందలు సారస్వతమహాసభకు ఇయ్యవలెను. ఇయ్యడములేదని అంటూరా? వారి వలెనేవీరున్నూ భవతి భిక్షాందేహి అని తెలంగాణాయాత్ర ప్రారంభింతురు. అంతే! ఈసారస్వత మహాసభలో రాజకీయముల భయములేదు. కావున ప్రాచీనసర్వజ్ఞ తగా ఆచార్యులను బిరుదులు పొందినవారు, పండితులు, ఉద్యోగులు, ధనికులు, పచ్చిపోట్లారీలు, సామ్యవాదులు నాస్తికులు, జాతీయవాదులు ఆస్తికులు సనాతనులు సంస్కారులు, అందరున్నూ నిర్భయముగా నిరభ్యంతరముగా పాల్గొనవచ్చును. కొందరు నలపాయిచ్చి పాల్గొనవలెను [illegible] కార్యరంగానికి రారు. మా పత్రికలో సారస్వత సభావసరం చాలాకాలము అనికొంపదు వ్యాసాలు వ్రాసితిమి. నాడు సభకుమాత్రము రాలేదు. మరి వారేరాకున్న వారిగోథ కేమినిలువ? మాటలతో కార్యాలు నెరవేరవు. ఈసారస్వతసభ వారు పట్టుదలతో పనిచేసి దీనిని అభివృద్ధిముగా నిత్యాభివృద్ధిగా సాగించవలెను. ఈరాష్ట్రములోని తెలుగుపండితులను, కవులను, గ్రంథకర్తలను ఈమహాసభ గుర్తించవలెను [illegible] ప్రోత్సాహకారి యైయుండుగాక. ఇప్పటివరకు కాలము. అదియున్నను తర్వాత ఈ పరిషత్తు పక్షాన ఒక మాసపత్రికగా నడిపి ఇప్పటి కవిపండితుల కొక మంచి ఆధారమును కల్పింతురుగాక.

పబ్లిషియా జ్వరమునకు మంచిమందు

[illegible] గోలకొండపత్రిక లో [illegible] నారు. — [illegible]

[illegible]

— కే. యస్. బాలకృష్ణ

నిజాంరాష్ట్ర దశమాంధ్ర మహిళాసభ

అధ్యక్షురాలి ఉపన్యాసము

హైదరాబాదు (దక్కన్). [illegible] నేడుసాయంకాలము ౫గంటలనుండి ఇచ్చట [illegible] ఆవరణలో వేయబడినసమావేశములో ప్రారంభమైన నిజాంరాష్ట్ర దశమాంధ్ర మహిళామహాసభకు శ్రీమతి సీతారామమ్మగారు అధ్యక్షత వహించిరి.

వారు తమప్రారంభోపన్యాసములో ఆంధ్రమహిళామహాసభ జోగిపేటలో ప్రారంభించి సభ్యరాండ్రతో ప్రారంభమై, గడచిన సంవత్సరపు ప్రయత్నములచే నిజామాబాదు, జిల్లాలు, [illegible] శాఖలు ఏర్పడి, ఇప్పుడు సమస్తరాంధ్రకు ప్రతినిధి రాండ్రువచ్చినారని చెప్పిరి. గతసంవత్సరపు గొప్ప వికాసమునకు శ్రీమతి రంగమ్మరెడ్డిగారే మూలమనిరి. ఆమెగారు అధ్యక్షురాలై జిల్లాలకు పోయి మహిళాసంఘములను స్థాపించి, మధ్యమధ్య వాటి [illegible]

[illegible]

ఈసమావేశమునకులో స్త్రీలకొట్లుకొందరే [illegible] త్యాగ, సాహసములను, ఐకమత్యమునుచూపి దేశరక్షణకు తోడ్పడవలెను. ప్రభుత్వమువారు సర్వజనులకు సరిగాను సంతృప్తిగాను ఆహారమునొసగునట్లు చేయవలెను. ఈవిషయములో ఒకప్రజాప్రతినిధి సంఘము నేర్పరచి దానిసహకారమును పొందవలెను. స్త్రీల ఈవిషయములో తీవ్రముగా అవసరమైన సలహా అనీయవలెను.

అధ్యక్షురాలుగారు స్త్రీలకు ఉద్యమనిర్మాణకార్యక్రమమును సూచించిరి. ప్రతిపట్టణమందును మహిళాసంఘములను, పఠనాలయములను, వ్యాయామశాలలను, గృహపరిశ్రమాగారములను స్థాపించి వాటిద్వారా దేశములోని మూఢవిశ్వాసములను, అవిద్యను, అనారోగ్యమును, దారిద్ర్యమును పోగొట్టవలెను [illegible]

[illegible]

చక్కెర చిట్టీలు

[illegible]

జిల్లాలో ఎక్కడా ఉండరాదు

[illegible]

సూర్యునిచుట్టు నీరుకోట

ఆనాడు [illegible] హైదరాబాదు వాసులు అనేకులు సూర్యునిచుట్టున్నూ ఒక వన్నెరేఖను చూచి ఆశ్చర్యచకితులైరి. దీనివలన ఏమైన ఉత్పాతాలుండునో అనివిచారించుచున్నారు. దీనివలన ధాన్యాల ధరలు అగ్గువ అగునని కొందరంటున్నారట. లేక ఇంకాధరలు ఎక్కిపోవునా? జ్యోతిష్కులు నిజమైనమాట చెప్పేవారెవరైనా ఉంటే కాలజ్ఞానంతో సహా నిరూపణలతో పత్రికలకు పంపగలరు.

[illegible] ఒకస్థలమందు వజ్రాలు [illegible] ప్రభుత్వమువారిచే [illegible] తెలియవచ్చుచున్నది.

*

హైదరాబాదు కొరకు [illegible] ౩౦౦౦ టన్నుల గోధుమలు [illegible]

[illegible]

పుస్తకాల పట్టీలు

అలంపూరు తహసీల్దారు [illegible]

[illegible]

నిజాంరాష్ట్ర ద్వితీయాంధ్రమహాసభ

కార్యక్రమ విశేషములు

మూడవ సమావేశము

[గత సంచిక తరువాయి]

(ప్రత్యేకవిలేఖరి). హైదరాబాదు(దక్కన్) సెరుగా.

శ్రీ నిజాం ప్రభుత్వము వారు అనుకూలమైన రాజ్యాంగసంస్కరణలను శాసించి, వాటిని అమలుపరచుటకూడ చేయుచున్నారనిరి. ఇత్తెహాదు ముసల్మీను మహాసభ వారికికూడ ఈసంస్కరణలు ఇష్టముకాకుండుటన్న వనిరి. ఈవిషయంలో ప్రభుత్వవైఖరి అటు ప్రభుత్వాధికార్ల అభిప్రాయమునను దూరముగనున్నవనిరి. ఆహారసమస్య, విద్యా సమస్య, భాషాసమస్యలలో ప్రభుత్వమువారి నిర్లక్ష్యము కనపడుచున్నవనిరి.

పిమ్మటవారు ధర్మవరపుతీర్మానమును ఉపసంహరించుకొనుటవల్ల తత్పూర్వమైన మల్లాప్రగడ తీర్మానము తనస్థానానికి వచ్చినట్లయినదనిరి. యుద్ధమువల్ల ఆహారాదివిషయములలో చాలక్లిష్ట పరిస్థితులేర్పడుటచే ఈ పరిస్థితులనెదుర్కొనుటకై ప్రజలును ప్రభుత్వమును కలిసి పనిచేయుటఅవసరమని తోచినందువల్ల యుద్ధము ముగియువరకు రాజ్యాంగసంస్కరణల ఆందోళన నుమానముగనుంచి జాతీయప్రభుత్వము నేర్పరచి ప్రభుత్వముతో ప్రజలసహకారమునకు అవకాశ మొసగవలెనని కోరుచున్నదనిరి. ఇట్టిజాతీయప్రభుత్వములు యుద్ధములోనెగి పనిచేయుచున్న ఇతర దేశములలోకూడ ఉన్నవనిరి ఫాసిస్టులకు తాము తోడ్పడదలచలేదనిరి.

పులిజాలరంగారావుగారు తీర్మానమునుబలపరచుచు ప్రభువుగారిచ్చిన పత్రికా స్వాతంత్ర్యమును, వాక్స్వాతంత్ర్యమునుకూడ ప్రభుత్వము ఎగురగొట్టినదనిరి.

పిమ్మట కాశ్మీరేశు ఆలంగారు ఇత్తెహాదు ముసల్మీనాసంఘమువారికి(నూటికి) ౫౦,తక్కిన ఆంధ్ర,మహారాష్ట్ర,కర్ణాటకులకు ౫౦ శాసనసభాస్థానముల నిచ్చి సంధిచేసికొనవలెననిసూచించు సవరణను ఉర్దూలో ప్రతిపాదించబోగా, అదిసవరణకాదనియు, ప్రత్యేకతీర్మానముగనున్నదనియు, కాబట్టి దానిని విషయనిర్ణయసభలో ప్రతిపాదించకుండ మహాసభలో ప్రతిపాదించుటతప్పనియు,పులిజాల రంగారావుగారు ఆక్షేపించిరి. అధ్యక్షులవారు అది సవరణయేకాబట్టి ప్రతిపాదించవచ్చునని నిర్ణయించిరి. ఆలంగారు ఉర్దూలో చెప్పుచుండగా ఒక్కొక్కవాక్యమునకు వెల్లుర్తిమాణిక్యరావుగారు తెలుగు తర్జుమాచేసిచెప్పసాగిరి. కానిసభలోనివారలకు ఇదేమియు అర్థమగుటలేదనియు, ఆలంగారిని కావలసినవచ్చినట్లు మాట్లాడనిచ్చుననియు మాడపాటిరామచంద్రరావుగారు సూచించిరి. అంతపై అధ్యక్షులవారు అట్లేయనిరి. ఆలంగారు ఉపన్యసించినతర్వాత ఆసవరణను నరసింహారెడ్డిగారు, సురవరం వెంకట్రామారెడ్డిగారును బలపరచిరి.

సవరణను ప్రతిఘటించుచు అసలుతీర్మానమును సమర్థించుచు మాదిరాజు రామకోటేశ్వరరావు, మాడపాటిరామచంద్రరావుగారలు ఉపన్యసించిరి. రామచంద్రరావుగారు క్రొత్త రాజ్యాంగ సంస్కరణలను తీవ్రముగ విమర్శించిరి.

రావినారాయణరెడ్డిగారు సవరణను బలపరచుచు హిందూమహమ్మదీయుల ఐకమత్యమును సాధింపలేనిచో యీ జీవితములో స్వాతంత్ర్యమును సాధించజాలమనియు, నేను ముఖ్యమైన ఆహారసమస్యను పరిష్కరించుటకు అవసరమైన జాతీయప్రభుత్వమునకు ముందు జాతీయైక్యత ఏర్పడవలెననియు, చెప్పిరి.

తర్వాత రామకృష్ణారావుగారు చర్చలకుప్రత్యుత్తరమిచ్చుచు ఆలంగారిసవరణలో స్థానముల పంపకమునకుతప్ప తక్కినదానిని సమ్మతించగలమనిరి. హిందూముసల్మానులఐక్యము అవసరమని తామును ఎంచెదమనియు, అందుకొరకే నిజాము,తాను ఆంధ్ర మహాసభతరువాత బహదూర్ యార్ జంగుగారి వద్దకు వెళ్లి జాతీయైక్యతనుగూర్చుటకై రాయబారములు జరిపితిమనియు చెప్పిరి.

తర్వాత ఓట్లుతీసికొనగా సవరణ ఓడిపోయెను, అసలుతీర్మానము నెగ్గెను.

ఇతర తీర్మానములు

తర్వాత ఈక్రిందితీర్మానములు ఒక్కొక్కటిగా నొకొంట క్రమముగా ప్రతిపాదించువారలు ప్రతిపాదించుటయు, బలపరచుటయు జరిగినతరువాత అవి యన్నియు మరుగ సర్వాంగీకారముతో నెగ్గినవి.

౧. జైలు నియమములు

(అ) శిక్షితులైనవారికి జైలులో ఏవిధముగా సంచరించవలెనో, ఏసికట్టుబట్టలు ధరించి యుండవలెయునో, తమ బంధుమిత్రాదులకు ఉత్తరప్రత్యుత్తరములు వ్రాసికొనుటకును, ఇంటివ్యవహారములలో అభిప్రాయమిచ్చుటకు మున్నగు విషయములలో జైలునిబంధనలను, శిక్షితులు తెలిసికొనుట అత్యవసరము. కాన జైలునియమములు క్రమపద్ధతిన ప్రచురింపబడవలెను. శిక్షితులకు జైలునియమములు ప్రకటించి శిక్షితులందరికి అందుబాటులోనుండునట్లు చేయవలెనని ఈసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

(ఆ)నిర్బంధితులు, రాజకీయఖైదీలకు ప్రత్యేకసౌకర్యములు, ప్రత్యేకనియమములు అంగీకరించి ప్రకటించవలెనని ఈ మహాసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

(ప్రతిపాదకులు ఎల్లారెడ్డిగారు, ఆమోదకులు రాజలింగముగారు)

౭. ప్రజాహిత సంస్థల నివేదికలు

తెలంగాణాలోనున్న గ్రంథాలయములు పాఠశాలలు మున్నగు ప్రజాహితసంస్థలు, తమతమ ఆదాయవ్యయముల లెక్కలను సరిగాఉంచి, సంవత్సరాంతమున ఆడిటరువిమర్శతోసహా తాముచేసిన పనులకార్యనివేదిక ప్రకటించుట, సంస్థలనిర్వహణమునకు అభివృద్ధికి కారణమగునని ఈసభవారు ఆయాసంస్థలకు సూచించుచున్నారు.

(అధ్యక్షపీఠమునుండి)

౮. వ్యవసాయ పశుచికిత్సా శాఖలు

"(అ) రాష్ట్రములోఏర్పడియున్న వ్యవసాయపశుచికిత్సాశాఖలు మిక్కిలిఅసంతృప్తికరముగానున్నవి. ఈశాఖలవల్ల దేశీయులలో శాస్త్రీయపరిజ్ఞానమును అభివృద్ధిమార్గములద్వారా వ్యవసాయముచేయు అభిలాషయు కలుగుటలేదు. దీనివల్ల ఎక్కువలాభము కలుగవలెనన్నచో ప్రచారకులద్వారా దేశభాషలలో విరివిగా ప్రచారముచేసి ప్రబోధమునుకలిగించి అభివృద్ధిమార్గములను అవలంబించునట్లు దేశీయులను ప్రోత్సహించవలెనని ఈసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

(ఆ) ఇంతవరకు వ్యవసాయశాఖవారు రైతుప్పరువులు మంచివిత్తనములు తకావిగా ఇచ్చుటచే కొంతవరకు రైతుకు మేలుకల్గినది. ఇదేవిధముగా రైతులకు పశువులకుగాను తకావినుండి రొక్కమునిచ్చుటకుబదులు పైశాఖలవారు మంచి ఆవులను ఆంబోతులను యివ్వవలెనని ఈ సభవారు ప్రభుత్వమునకు తెలుపుచున్నారు.

(౧ ప్రభాకరరావుగారు ప్రతిపాదకులు, ౨ బూర్గుల వెంకటేశ్వరరావు, ౩ యాపూరులక్ష్మణరెడ్డి, ౪ డాక్టరు అక్బరుఅలీ సాహెబ్ గార్లు ఆమోదకులు.)

౯. వతన్దార్ల కష్టనిష్ఠురములు

"గ్రామాధికారులకు ప్రస్తుతము ఏర్పడియున్న స్కేలు చాలాస్వల్పముగనున్నది. పైనంటినపనుల బాహుళ్యముచేతను తక్కినఆదాయమువల్లనువతన్దార్లస్థితి హీనముగనున్నది. యుద్ధమువల్ల జీవితావసరములు ధరలు పెరిగినందున ఉద్యోగులవేతనములు ఎక్కువచేయబడెను. అటులనే వతన్దార్లస్కేళ్ళలోకూడా, ఎక్కువచేసి, నేతన్యాయకరమైన యిప్పించవలెనని ఈమహాసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు."

(౧ కనిపెట్టుసుబ్బారావుగారు ప్రతిపాదకులు. ౨ బోబిపేటవెంకటరామరావు, ౩ కొండసత్యనారాయణరెడ్డి, ౪ జేశికంటిరామారావుగార్లు ఆమోదకులు.)

౧౦ విదేశీయుల వలస తెచ్చు విధానము

"మనరాష్ట్రముతెలంగాణాలో కొన్నికొన్నిప్రదేశాలలో ముఖ్యముగా నిజాంసాగరు,దండిప్రాజక్టుల క్రిందయున్న యిలాకాలలో నూతనముగా వలసతెచ్చు స్కీము ప్రభుత్వసృష్టిలో నున్నట్లు తెలియుచున్నది. ఈతాలూకాలలో సంస్థానాధిపతులనుకాని, విదేశీయులనుకాని వలసతెచ్చుట, ఆజిల్లావాసులవిషయమున అన్యాయమే యగును. ఈవిధానమునకు ఈమహాసభ తనతీవ్ర అసమ్మతిని తెలుపుచు, ఆయా ఇలాకాలలో సౌకర్యములు కలిగించి, భూముల సేద్యముచేయించవలెననియు, ఇతరదేశీయులకు ఈ అవకాశము యివ్వరాదనియు యీరాష్ట్రములో భూములులేనివ్యవసాయకూలీలకు ఉచితముగ యివ్వవలెనని ఈమహాసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు."

(౧ రావినారాయణరెడ్డిగారు ప్రతిపాదకులు, ౨ బి.నారసింహారెడ్డి, ౩ రామకోటేశ్వరరావు, ౪ యస్. భూపతిరెడ్డిగార్లు ఆమోదకులు.)

ఇంతటితో రాత్రి౧గంటలయ్యెను. సమావేశమంతటితో చాలించబడినది.

[గమనిక!—మహాసభ రెండవ సమావేశములో విచారప్రకటన తీర్మానము ఆమోదించబడిన పిమ్మట తెలంగాణాప్రాంత నిర్ణయమునుగురించి ఈక్రిందితీర్మానము ఆమోదించబడినది, అదిఅధ్యక్షపీఠమునుండియే ప్రతిపాదితమైనది:—

"తెలంగాణాప్రాంతములో చేర్చదగిన కొన్నితాలూకాలు ముఖ్యముగా ఆలంపూర్, కోడంగల్ గద్వాల, ఆంధ్రేతర జిల్లాలలో చేర్చబడినందున ఆ తాలూకాల ప్రజాసామాన్యమునకును, గ్రామాధికారులకును, ప్రభుత్వవ్యవహారములసందర్భములో అన్యభాషలవారితో వ్యవహరించుటలోను పరిపాలనాసౌకర్యములు పొందుటలోను అనేక కష్టములు కలుగుచున్నవి. కావున వెంటనే ఆలంపూరు, కోడంగల్, గద్వాల తాలూకాలు మహబూబునగరంజిల్లాలో చేర్చవలెనని మహాసభవారు ప్రభుత్వమును మరల కోరుచున్నారు.

... ...

నాలవ సమావేశము

౧

హైద్రాబాదు-దక్కన్, సికిందరా

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభయొక్క నాల్గవ సమావేశము నేడుదయం ౧౦గం. ౧౦ని. లకు భావికల్పార సంగీతములతో ఆరంభమయ్యెను. ఒకను వేదమంత్రి ప్రార్థనానంతరము [illegible] జనులకు అధ్యక్షులవారినేమ, తర్వాత జాతీయనాయకులు పంపిన సందేశములు వినిపించబడినవి. స్థాయిసంఘ కార్యదర్శులలో నొకరగు డి. రామారెడ్డిగారు స్థాయిసమితి నివేదికను చదివిరి.

జాగీరుప్రజలు

జాగీరుప్రజలనుగురించిన తీర్మానమును శ్రీ వెంకటరామారావుగారు ప్రతిపాదించిరి.

తీర్మానమునుగురించి వాదుపన్యసించుచు ఒక్క ప్రభువుగారి పరిపాలనలోనుండు జనులందరును సమానసౌఖ్యములను అనుభవించవలసియున్నను, ఖాల్సాయిలాకాప్రజలకుండు సౌకర్యములు జాగీరుప్రజలకు లేవనియు, జాగీర్దారులు రైతులనుండి పుష్కలముగధనమ్ములనుపసూలుచేసుకొని ఏభాంటాయి లాభములు పొందుటకు [illegible] భోగములనుభవించుచుండ ప్రజలకష్టసుఖములను గనునించుటలేదనియు, ఈ జాగీర్లు తమ భోగములకొరకే యివ్వబడినవని జాగీరుదారులు తలంచుచున్నారనియు, ఖాల్సాలో ఏఏర్పాటులచే ప్రజలు సుఖించుచున్నారో ఆఏర్పాటులనే జాగీర్దారులును జాగీరులలో చేయునట్లు చేయవలయుననియు చెప్పిరి.

శ్రీ రామచంద్రారెడ్డిగారు తీర్మానమును బలపరచుచు తమగ్రామమగు కొలనుపాకలో జరిగిన పోలీసు [illegible] అక్రమచర్యల నుదాహరించిరి. జాగీర్దారులకు పోలీసు అధికారములు, అదాలతు అధికారములును ఉన్నందునవలననే కొలనుపాక గ్రామప్రజలకు అట్టిపీడలు కలిగినవనిరి. కనుక ఆ అధికారములను వారలనుండి తొలగించుటకై ప్రియత్నమును చేయవలెననిరి. జాగీర్దారులచే అక్రమములైన పన్నులు విధింపబడి వసూలు చేయబడుచున్నవనియు [illegible]. కొలనుపాకలో [illegible] లోకల్ఫండు రూ ౨౦౦౦౦ భూమిపన్ను ప్రజలిచ్చుచుండగా, ఆగ్రామములోని బడిపంతులకు రూ ౪ లను మాత్రము వేతనమిచ్చి ఉంచుటఅన్యాయమనిరి. జాగీరు గ్రామములలో విద్యాభివృద్ధికి సౌకర్యాలు లేవనిరి.

వరంగల్లుజిల్లాలోని ఉరుసు జాగీరువాస్తవ్యులగు మా. పాపయ్యలను పద్మశాలి తీర్మానము బలపరచుచు తమజాగీరులో పీనుగలపై పన్ను వసూలుచేయు ఆచారమున్నదనిరి.

తీర్మానము సర్వామోదముతో నెగ్గెను.

ఆహారసమస్య

మంచుముల నరసింగరావుగారు ఆహారసమస్యనుగురించిన ఈ క్రిందితీర్మానమును ప్రతిపాదించిరి:—

జీవిత అవసరాలకరువు అధికధరలచే సంభవించిన అత్యంతవిచారకరమైన పరిస్థితిపై ఈమహాసభవారు తమ తీవ్రమైన ఆందోళనను ప్రకటించుచున్నారు. ప్రభుత్వమువారి అసంతృప్తికరమైన రాజకీయ, ఆర్థికనీతివల్లను కొన్దిమంది మందుదొరకవను భయముతో ధాన్యాలు దాచుకొనేవారి పరిశీలనమువల్లను అధికలాభాలదురాశతో నిలుపచేసే వారివల్లను వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోవుటయేకాకుండా బీదలకు మధ్యతరగతివారికి ఆహారము, తదితర జీవిత అవసరాలు దొరుకుటయే దుస్తరమై జీవితాలు దుర్భరమై పోవుచున్నవి.

ప్రభుత్వము, సరఫరాలను కంట్రోలు చేయకయే ధరలను నిర్ణయించుటవల్ల మార్కెట్టునుండి ఆహారపదార్థాలు మాయమైనవి. ప్రభుత్వము కొన్ని వస్తువులనుమాత్రమే రేషనుచేసింది. కాని రేషను, అవసరాలనుబట్టి కాక వ్యక్తుల ఆదాయాన్నిబట్టి అమలుజరిపింది. ప్రభుత్వమువారి ఆధీనవస్తు సముదాయము లేకపోవుటచేతను, రేషనింగు నిష్ఫలమైనది. మొత్తముపైనసరఫరా, రవాణా పంపకము, విషయాలలో ప్రభుత్వముఅవలంబించిన సవిధానము ఎంతో అసంతృప్తికరంగావున్నది.

కరెన్సీ (నాణెములు, నోట్లు) అధికంగా చలామణిలోకి రావటం [ఇన్ఫ్లేషన్] సూడా ధరలు విపరీతంగా పెరిగటానికి ముఖ్యకారణాలలో ఒకటి. నాణేకరెన్సీ అధికంగా చలామణిలోకివచ్చినా రాక పోయినా కల్తాయికరెన్సీ అధిక చలామణివల్ల ధరలు పెరుగు దుష్పరిణామము మనరాష్ట్రములో కలుగుచున్నది.

నేడు ఆహారపరిస్థితులలో ఏర్పడిన సంక్షోభమువల్ల వివిధవర్గాల మధ్య స్పర్థలధికమై పోట్లు మొదలైనవి చెలరేగ కొందరు దుండగీండ్రు వీటిని మతకలహాలుగామార్చి దేశానికి తీరనినష్టము కలుగచేసే అవకాశము కలుగుచున్నది. ఈపరిస్థితులలో ప్రజాసామాన్యము హృదయపూర్వకమైన సహకారము చూపనిదే ఈసమస్యలను పరిష్కరించుట సాధ్యముకాదు. వివిధప్రజాసంస్థల ప్రతినిధులతోకూడిన జాతీయ ప్రభుత్వము మాత్రమే ఈ సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించగలదని ఈమహాసభ గట్టిగా విశ్వసించుచున్నది. కాని అధికారము ప్రజాప్రతినిధులహస్తగతం చేయుటకై ప్రభుత్వం నిరాకరిస్తున్నది. మనదేశముమీద దండయాత్ర సాగించటానికి అవసరమై ఎదురు

చూచుచున్న జపాను, ఫాసిస్టు దురాక్రమణ శక్తులనుండి మనమాతృదేశాన్ని యథార్థంగా రక్షించే వద్ధతి ఇదికాదు. ఇదిగాక ఆహార సమస్యవిషయం లో ఇట్టి క్లిష్టపరిస్థితులు కలుగటానికి మూలకారణం మనప్రభుత్వం బ్రిటీషుప్రభుత్వపు ఆర్థిక, రాజకీయ, నీతిని, తూచాతప్పకుండా అనుకరించుటయే. భారతదేశము భౌతికంగా, ఆర్థికంగా [illegible] టికి విభాజింపజాలని ఒకేఖండమని గాఢముగా విశ్వసించుటలో ఈమహాసభ ఎన్నటికినీపోదు. కాని కేంద్రములో జాతీయప్రభుత్వము ఏర్పడనంతవరకు ఆప్రభుత్వ అనుకరణమీద ఆధారపడియున్నమన ప్రభుత్వపుఆహారసమస్య విధానముతో ఈసభవారు ఎన్నటికి ఏకీభవింపజాలరు.

ఆహార పదార్థాలవిషయంలో స్వయంసమృద్ధంగా వుండే అదృష్టము మనరాష్ట్రానికి ఎన్నడు పట్టలేదు. పెద్దసాగుబడిపంటలను గురించి ప్రభుత్వము ఇటీవలనే ప్రకటించిన సంఖ్యలు ఎంతో ఊహించివేసిన అంచనాలు కేవలము అతిశయోక్తులేకాకుండా అపోహాజనకాలు గాకూడవున్నవని ప్రకటించటం అవసరమని ఈమహాసభ గుర్తిస్తున్నది.

నానాటికి తీవ్రమగుచున్న ఆహారపదార్థాల కరువును మితిమీరుచున్న ధరల పెరుగుదలను నిరోధించటానికి ఈదిగువ సూచించిన పద్ధతులను ప్రభుత్వం వెంటనే ఆచరణలోనికి తేవలెనని ఈమహాసభతీవ్రంగా వాంఛిస్తున్నది.

౧. ఆహారపదార్థాల ఉత్పత్తిదారులు, వర్తకులు వినియోగకులు, [ఆడ్వైజర్సు] మున్నగు వర్గాల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్న ప్రజాసంస్థల ప్రతినిధులు అధికసంఖ్యలోగల ఒక ఆహారసమితిని వెంటనే ఏర్పరచవలెను. ఈసమితికి ఆహారపదార్థాల ఉత్పత్తి సప్లయి,పంపకం,ధరలుమున్నగు విషయాలలో ప్రభుత్వవిధానాన్ని నిర్ణయించుటయేకాక అసలు పరచటానికి పరిశీలించుటకు ఈసమితికి అధికారముండవలెను.

ఈ ఆహారసమితి, సమితియొక్క శాఖలు ప్రతిజిల్లా తాలూకాలలో అవసరస్థానాలందు స్థాపించబడాలె.

౨. రైతుల ఆర్థిక ప్రతిపత్తికి భంగంకలుగకుండా వారి ఉత్పత్తి ఖర్చులను జీవిత అవకాశములు దృష్టియందుంచుకొని వారిపంటలకు సమంజసమైన ధరలు లభించేటట్టు చూడవలె.

౩. సైపద్ధతి అవలంబించుటవల్ల ధరలు వినియోగులకందుబాటులో శక్తికిమించి పోవచ్చును. అట్టి పరిస్థితిలో ప్రభుత్వం ఈనష్టాన్ని భరించి ఆహారపదార్థాలను వినియోగుల అందుబాటులోకి తేవలెను.

౪. ... ...

౫. ఆహార పదార్థములకరువు ముఖ్యముగా పట్టణములలో తీవ్రమైన రూపములు దాల్చియున్నది. కావున అస్థలములందలి నిలవధాన్యములను నిర్ణీతమైన ధరలనిచ్చి ప్రభుత్వము తమ సాధనమందుంచుకొనవలయును.

౬. రాష్ట్రపు నలుమూలల చౌకధాన్యపు దుకాణములను ప్రభుత్వము స్థాపించవలయును.

౭. ఆహార పదార్థాల అధికోత్పత్తిఉద్యమాన్ని కొనసాగించటానికి వ్యవసాయ యోగ్యమైనపడావభూములను సేద్యములోనికి తెలుకవచ్చి వీలైనచో ఖుష్కీభూములను తరీభూములుగామార్చి స్వతంగా వ్యవసాయముచేయు రైతులకు అట్టిభూములను సేద్యముచేయుటకు ప్రభుత్వం తగినసహాయము ఒసగవలయును.

౮. అధికోత్పత్తి ఉద్యమాన్ని జయప్రదముగా కొనసాగించుటకు రైతుల సహకారము అత్యవసరము. కావున యుద్ధకాలములోను తరువాత కనీసము మూడుసంవత్సరములవరకును వారి ఆహారదినుసులకును సమంజసమైన ధరలు దొరుకునట్లు ప్రభుత్వం రైతులకు హామీయివవలెను.

౯. సైనిక [సివిల్]. అవసరాలమధ్య సమన్వయ మేర్పరచవలయును. సైనిక సివిల్ అధికారుల మధ్య ఆహార పదార్థాల కొనుగోలులలోను రవాణా సౌకర్యాల సంబంధములోను సహకార మేర్పరచవలయును.

ప్రస్తుతము పట్టణాలలో ప్రజలకందరికి సమానంగా ఆహారపదార్థాలు అందుటకై ప్రతికుటుంబములోనున్న సభ్యులసంఖ్యనుబట్టి పంపకము జరుగుటకొరకు తక్షణము రేషనింగు అవసరము.

ఈపరిస్థితిలో ప్రజలు ఐక్యతను పెంపొందించుకొనవలెనని దేశీయులను మహాసభవారు కోరుచున్నారు.

జనసామాన్యమును తిండిపదార్థములను దాచుకొనేవారినుండి విముక్తి గావించుటకును ప్రమాదకరమగు అంతరయుద్ధములు రాకుండా ఆపికొనుటకును, జపాను ఫాసిస్టుల దురాక్రమణ శక్తుల నెదుర్కొనుటకును దేశరక్షణసాధనసంపత్తి నంతను సమీకరించుటకును ఐక్యమై ప్రూనుకోవలెనని ఈ మహాసభవారు వివిధ ప్రజాసంస్థలకు విజ్ఞప్తి చేయుచున్నారు.

తీర్మానమును ప్రతిపాదించుచు మంచుముల నరసింగరావుగారు యుద్ధారంభానంతర్వాత ప్రభుత్వమువారు రెండేండ్లకు ఒకకమిటీని నియోగించి ఆహారపదార్థపు ధరలను కంట్రోలుచేయుచుండిరనిరి. ఈ కమిటీతప్పులను చేయుచు మరలదిద్దుకొనుచు, ఈవిధముగ ఒకవిచిత్రవిధానమును అవలంబించినది. యుద్ధమువండితూరు సమీపించకముందువర్తకులుధరలను పెంచలేదు. కాని జపానువారు యుద్ధములో దిగినతర్వాత వర్తకులు సరకులను నిలువచేసి ధరలను పెంచిరి. బర్మాజపానువశమగుటతో ఇండియాకే అక్కడినుండి బియ్యము వచ్చుటతగ్గెను. ఇండియాకు యుద్ధముసమీపించినందున ఈ దేశములో సైన్యమును పెంచవలసిన అవసరముకలిగెను. ఈ సైన్యమునకు తిండికై ఎక్కువదియు సరిపోవుటలేదు. ఇదియు వర్తకులు అతనులాభాశతో ధరలనుపెంచుటకు కారణము య్యెను. ఈ ధరలిట్లు వరుసగ పెరుగుచుండుటచే ఆందోళనజెందిన జనులలో పలువురుతొందరపడి ఎక్కువధరలకు సరకులనుకొని నిలువచేసికొనసాగిరనినరసింగరావుగారు ఉపోద్ఘాతముగ తెలిపి తర్వాత తీర్మానమును వివరణ చేసిరి.

మాడపాటి రామచంద్రరావుగారును, రాజబహద్దురుగౌడుగారును తీర్మానమును బలపరచిన తరువాత అదియేకగ్రీవముగ ఆమోదించబడినది.


అంతటితో ౧౪ గంటలకు ఆసనా వేశముచాలించబడినది.

... ...

ఇజాఫాటోజా ఆత్రో

రాబోవుసంతతిని సంతోషకరమైనదిగను

ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుడు



శిశువులయొక్క మృదువైన జీర్ణకోశములను దఢ్ఢపరచును. మరియు వారిని అన్నివిధరాలైన శిశురోగములనుండి కాపాడును పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపించబడినది.

అన్ని చోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైద్రాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

హైద్రాబాదు-దక్కన్

Khan audsons

WE MADE this watch for WORKING MEN!

మేము యీ వాచీని ఉద్యోగులకు తయారు చేస్సినాము.

ఏ ఉద్యోగుకైనను వాచీ అవసరముండినకూడా తేలేని పక్షమున, ప్రఖ్యాతిగాంచిన 'దోస్తు' కష్టెంకు రేటు వాచీని ఏయకొనవచ్చును. చాలా మందినిర్మాణముగురించేయునైనది మోటుగా వాడినప్పటికిని జెనకువంటికి గట్టిగానీయూరం కోరినధరకు మంచిదోస్తు'వాచీ దొరకును

ది "దోస్తు"

16'''సైజు నమ్మకమైనది గట్టి కీలెస్ వాచ్ నిక్కెల్ సిల్వర్ కేసు ... 26/-

రోమన్ లేక అరబిక్‌న్యూమరల్సు ఆదేశర.

వెస్టెండ్ వాచ్ కం॥ బొంబాయి మరియుకలకత్తా

WEST END WATCH CO.

BOMBAY CALCUTTA

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూమము, భిషగ్వర తీమూరిబాసు కేశవశాస్త్రి [illegible], సుస్రుతాలి, ఆంధ్ర, ఆంగ్లములలో మాలికలపేర్లును, తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్య మతమునసరించి గుణములభివర్ణింపబడినవి. రు. 5-0-0 మనీఆర్డరుపంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపువెనల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్. రాజమండ్రి అని వ్రాసేది.

శ్రీ [illegible]

బలము, యౌవనము, తేజస్సు నచ్చును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

అన్ని మందుల షాపులలో దొరకును.

పేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0


మన ఆంధ్రులెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావుననే యిది సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును యిది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోబైండు రు. 6/-ముందేపంపి రైలుస్టేషను తెలుపువారికి ఖర్చులుభరించి పుస్తకమంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

దక్షిణ హిందూస్థానమున

ప్రఖ్యాతివహించిన బట్టలదుకాణం

దక్షిణ హిందూస్థానములో

సుప్రసిద్ధమైనబట్టలవర్తకులు



[illegible] ఆధునిక [illegible] సంఘము వారి [illegible] రట్టు [illegible], స్త్రీలకు, పురుషులకు, [illegible] వింతస [illegible] వస్త్రాలు [illegible] (మసీదు ఎదుట హైదరాబాదు-దక్కన్).

న్యూ బాంబేహోటల్

మసీదుకు ఎదురుగా

పత్థరుగట్టి, హైదరాబాదు - దక్కన్

హెడ్ ఆఫీసు:—చీనాబజారు, మదరాసు

B-R- Pudlicfty

అయిదవ సమావేశము
(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు (దక్కన్), [illegible] దశమనిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభయొక్క అయిదవదియు, కడపటిదియునగుసమావేశము నేటి రాత్రి [illegible]. అక్రాసనాధిపతిగారు [illegible] సినది.

కొందరు ప్రబోధగీతములను పాడిరి. [illegible] రెడ్డిగారు గాంధిస్తుతిని చేసిరి.

దేవ్యాప్తి అభ్యసన సంఘము వారు [illegible] చేసిన వ్యాయామ పోటీలలో గెలిచినవారల కు బహుమతులు అధ్యక్షులవారిచే ఇవ్వబడినవి. దాదాపు రెండు బహుమానములివ్వబడెను.

పిమ్మట తీర్మానములచర్చ ఎత్తుకొనబడెను.

రైతుసమస్యలు

రైతుసమస్యలను గురించిన తీర్మానమును మా. రామకోటేశ్వరరావుగారు ప్రతిపాదించిరి.

తీర్మానమును బలపరచుచు [illegible] రెడ్డిగారును, చ. [illegible] రాజుగారును మాటాడిరి.

తర్వాత తీర్మానమునకు కొన్ని సవరణలు సూచింపబడినవి. వాటినిసమగ్రముగ ఒక్కొక్కటె తెలుపవీలులేదు. [illegible] రెడ్డిగారు సవరణను ప్రతిపాదించిరి, ఆ. [illegible] రెడ్డిగారు బలపరచిరి. [illegible] గారలు దానిని ప్రతిఘటించిరి. రావినారాయణరెడ్డిగారు సవరణను మోదించిరి, కార్మేడుల [illegible] అధ్యక్షులవారు [illegible] రావని హెచ్చరించిరి. పొల్కంపల్లి వెంకటరామారావు [illegible] సవరణ [illegible] చెప్పిరి. బూ. రామకృష్ణారావుగారు సవరణను [illegible] తీర్మానములో చేర్చుకొనుటకు [illegible]. రామకోటేశ్వరరావుగారు [illegible] ప్రత్యుత్తరమిచ్చుచు, [illegible] రెడ్డిగారు సూచించిన సవరణలో కొంతభాగమును మాత్రమే ఒప్పుకొనిరి.

అఖరున మిగిలినసవరణపై ఓట్లు లెక్కింపగా అనుకూలముగా [illegible] ప్రతికూలురు [illegible] తేలినది. సవరణ ఓడినది. [illegible] సభాకార్యక్రమానికి ఆటంకమయ్యెను. [illegible] జయసూర్యగారువచ్చి [illegible] నిష్క్రమించిరి [illegible].

ఇతర తీర్మానములు

[illegible] తీర్మానము అధ్యక్షపీఠమునుండి ప్రతిపాదింపబడి సర్వాంగీకారముతో నెగ్గినది.

ఆంధ్రభాషావ్యాప్తిని గురించిన తీర్మానము కూడ అధ్యక్షపీఠమునుండి ప్రతిపాదింపబడి సర్వామోదముతో నెగ్గెను.

సభలోనే [illegible] విరాళములును వాగ్దానములును [illegible] మొత్తము రూ. [illegible] లు ఆంధ్రభవననిర్మాణనిధికి లభించినవి.

ఆయుర్వేదమును గురించిన [illegible] తీర్మానమును [illegible] శాస్త్రిగారు ప్రతిపాదింపగా, కృష్ణస్వామి ముదిరాజుగారు ఆమోదించిరి. [illegible] రామకృష్ణయ్యగారు బలపరచిన తర్వాత సర్వామోదము బడసినది.

[illegible] సమస్య, [illegible] తీర్మానములను అధ్యక్షపీఠమునుండి ప్రతిపాదితమై సర్వామోదముతో నెగ్గెను.

[illegible] సభలోని [illegible] లేచిపోయిరి. తక్కినకొందరు లేచిపోయిరి.

మం. నరసింగరావుగారు కార్మికులను గురించి [illegible] తీర్మానమును ప్రతిపాదింపగా [illegible] గారు బలపరచిరి. తీర్మానము సర్వామోదముతో నెగ్గెను.

[illegible] గురించిన తీర్మానము అధ్యక్షపీఠమునుండి ప్రతిపాదితమై సర్వామోదము [illegible].

ఇంతటితో తీర్మానములు ముగిసెను.

అధ్యక్షుల ఉపన్యాసము

అధ్యక్షులవారు సభను సమాప్తము చేయుచు దానిని ప్రతిదినసంగతిలోను [illegible] సభలో [illegible] కొంగంద [illegible] జరిగినది. కార్యకర్త బృందమును [illegible] పనిచేసినది. ఇప్పుడు [illegible] పార్టీభేదముల [illegible] సామరస్యమును కలిగించుటకు ప్రయత్నింపవలెనని. [illegible] అధ్యక్షులవారు [illegible] కార్యములో అందరికి సహాయమును కోరిరి.

[illegible] వారును, [illegible] వారను అందరికిని అభినందనములను తెలుపుటతో సభ సమాప్తమయ్యెను.

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలి రూపాయలు
ఆరునెలలకు ,, 3-00-0 ,,
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతిక 0-0-9
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 7 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | **31—5—1943**

నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

హైదరాబాదు (దక్కను)లోను ఏర్పడిన పరిషత్తుగా స్థాపింపబడినది. హైదరాబాదు ఆంధ్రమహాసభలో తెలుగు తెగులుపడినం తర్వాత ప్రత్యేక స్థానమేర్పాటుచేయుట అవసరమని పలువురు పెద్దలుతలచి ఒక పత్రికా ప్రకటన మొనరించిరి. తత్ఫలితముగా ... బుధవారమునాడు హైదరాబాదు రెడ్డిహాస్టలులో శ్రీ లోకనంది శంకరనారాయణరావు ఎం.ఏ.ఎల్.ఎల్.బి గారి అధ్యక్షతలో ప్రథమమహాసభ జరిగెను. ప్రతినిధులు పలువురు విచ్చేసియుండిరి. ప్రథమమున శ్రీ బూ. రామకృష్ణారావుగారు సభాధ్యక్షస్థానమునకు ప్రతిపాదించిరి. ... ఉపన్యాసమును ముందు సంచికలో ప్రకటించెదము.)

అధ్యక్షులైన శ్రీ శంకరనారాయణరావుగారు అధ్యక్షస్థానమును స్వీకరించి తమ అధ్యక్షోపన్యాసమును చదివిరి. [అదికింద ప్రకటింపబడుచున్నది]

అటుతర్వాత శ్రీ ము. ప్రతాపరెడ్డిగారు సభలో ... [illegible]

[illegible]

ఈ కాలమునందున సమ్మేళనమే సాహిత్యమునకు ... సాహిత్యసేవకులు కూడ ... భోగలాలసులై ... ప్రభువులను, సామంతులను సేవించి, వారి ప్రణయములను, ... విజయములను మాత్రమే వర్ణించిరి. ... సాహిత్యమునకు ... [illegible]

ఆంధ్రుల పూర్వసాహిత్యము ఈ తరగతికి చెందినదే ... [illegible]

అధ్యక్షోపన్యాసము

[illegible]

బట్టల కరువు నెమరోనుటకు చరఖా

ఇపుడు దేశములో ఏర్పడియున్న బట్టకరువు వలని లోపమును తొలగించుటకై చరఖాను దేశీయులందరు అవలంబించవలెనను మహాత్ముని ఉద్దేశము ... దేశములో ప్రసిద్ధ ఖాదీ సేవకులతో ... గురించి ఉత్తరప్రత్యుత్తరములను జరుపుచున్నారు.

బొంబాయి హైకోర్టులో

మరణశాసనము యొక్కయు, మరణశాసనములులేని వారసత్వపు విషయములు పరిష్కారాధికారముల కొ.

ప్రచురణ:-

భగవదనుగ్రహమువల్ల గ్రేటుబ్రిటన్ ఐర్లండు, సముద్రముల అవలి రాజ్యముల రాజును, మతరక్షకుడును, ఇండియా దేశ చక్రవర్తియు నైన ఆరవ జార్జి.

విషయము:—

మహాఘనత వహించిన హైదరాబాదు నైజాం సర్కారువారి రాజ్యమునగల హనుమకొండ వరంగల్లులో "హార్ట్లీ ఓక్సు" అను పేరుగల గృహములో నివసించియుండినట్టియు, మహాఘనత వహించిన నైజాంస్టేట్ రైల్వేలో, సీనియర్ అసిస్టెంట్ ఆడిటర్‌గా పనిచేసి రిటైర్ ఐనట్టియు, కీర్తిశేషులగు సూదేమంద నరసింగరావుగారి "విల్ నామా" యొక్క ప్రొబేటు సర్టిఫికెట్టు పొందుటకు దాఖలు చేయబడిన దరఖాస్తు.

(ఇండియా శాసన సభా చట్టము నెం(47), 1920 సంవత్సర పు ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టముక్రింద ఏర్పరుపబడిన సమితియై, బొంబాయి ఫోర్టులో ... స్థానిక ముఖ్యకార్య స్థానమును గలిగినదియు ... కీర్తిశేషుని, విల్ నామాలో ఉదాహరింపబడిన ... ఎగ్జిక్యూటర్లలో ఒకరైన, ఇంపీరియల్ బ్యాంకుఆఫ్ ఇండియా—దరఖాస్తుదారు.

హైదరాబాదు ... కీర్తిశేషుని ఆస్తితో ఏవిధమైన సంబంధమైనను, ... కలదనే వారందరికి ... తెలియచేయుట ఏమనగా—వారు, ... ప్రొబేటు సర్టిఫికెట్టు (విల్ నామాయొక్క పత్రము) ... ఇవ్వబడరాదని ఎవరైనను ... సంబంధమున ...

ఈ ప్రకటనను, మన ప్రభువుయొక్క 1943 సంవత్సరము, మా పరిపాలనా 7వ సంవత్సరము యొక్క 28 ఏప్రిలు తేదిన, హైకోర్టు ... బొంబాయి ... [illegible]

భారతదేశములో బ్రిటిషుప్రభుత్వ విధానము

బెర్నార్డుషాగారి వివరణ

మద్రాసు మే ౨౮.

గాంధీమహాత్ముని జైలులోనుంచుటను గురించి బెర్నార్డుషాగారి అభిప్రాయము ఇదివరలో ప్రకటితమైయుండెను. ఇప్పుడు ఆ అభిప్రాయము విపులముగా విశ్లేషించెనని హిందూపత్రికయొక్క లండన్ విలేఖరి తెలిపినారు.

ఈ క్రిందిఅభిప్రాయమును ప్రకటించుటకు షాగారు అనుమతినిచ్చినారు—

గాంధీగారిని జైలులోనుంచుట ... [illegible] ... భారతదేశపరిస్థితిని రక్షించుటకు ... [illegible]

శ్రీ బిరారు యువరాణి నగర సంరక్షణ మహిళాదళము

బులెటిన్ నెం. ౧౭

ఆహ్వానకర్తలైన శ్రీ బిరారు యువరాణిగారి ఆజ్ఞప్రకారము శ్రీ బిరారు యువరాణీ నగరసంరక్షణ మహిళాదళ కార్యాలయము ... నుండి ... శ్రీయువరాణిగారి ... అన్నికార్యములు ... చేయబడును.

౧. నగరసంరక్షణ విషయములకు చెందిన ... శ్రీమతి ... (రామకోటి) గారికి ... [illegible]

... శ్రీమతి ... సోమాజీగూడకు ...

గౌ. కార్యదర్శిని,

నగరసంరక్షణ కార్యాలయము,

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

కార్యకారిణీసభ్యుల నియామకం

ఈ క్రిందివారినిగా కార్యకారిణీసభ నియామకము చేయుచున్నాను —

౧ శ్రీయుతులు ... రామకృష్ణారావుగారు ఉపాధ్యక్షులు ౨ శ్రీనివాసరెడ్డిగారు కోశాధ్యక్షులు, ౩ మందుముల రామచంద్రరావుగారు కార్యదర్శి, ౪ డాక్టరు ... రెడ్డిగారు సంయుక్తకార్యదర్శి, ౫ మాడపాటి హనుమంతరావుగారు సభ్యులు, ... రామనారాయణరెడ్డిగారు, ... హనుమంతరావుగారు, ... నరసింగరావుగారు ... (కా. సమితి సభ్యులు)

వేంకట రంగారెడ్డి,

అధ్యక్షుడు.

ఇండియాకు డొమినియన్ స్టేటస్

బ్రిటిషు లేబరు పార్టీకోరిక

... లేబరుపార్టీ ... మహాసభలో ... ఇండియాకు బ్రిటిషుసామ్రాజ్యములో డొమినియను స్టేటసును ఇవ్వవలెనని సూచనకలదు. బ్రిటీషు సామ్రాజ్యము, అమెరికా, రష్యా, చైనాల ప్రతినిధుల తో ... ప్రపంచ ... [illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.,